తెలంగాణతల్లి రూపురేఖలు మార్చేస్తే సహించం

మాట్లాడుతున్న మాజీజెడ్పీటీసీ చిట్టెమ్మ, బీఆర్ఎస్ మండల నాయకులు

పెంట్లవెల్లి, డిసెంబర్ 7 : రాష్ట్ర ప్రజలు గుండెలో కొలువుదీరిన తెలంగాణతల్లి విగ్రహ రూపురేఖలు మార్చేస్తే సహించేది లేదని మాజీ జెడ్పీటీసీ చిట్టెమ్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆమె నివాసంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తులవేంక టేశ్వర్లు, గోవురాజు, సీనియర్ నాయకుడు సురేందర్ గౌడ్‌విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ ఉద్యమకారులు, మేధావులు, కేసీఆర్‌తో కలిసి ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారన్నారు. రాష్ట్ర ఆత్మగౌరవాన్ని మంటగలుపుతూ.. కొత్తవిగ్రహం రూపకల్పన వెనుక సీఎం దీర్ఘకాలిక కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. 18ఏండ్లుగా ప్రజలమనసులో ముద్రించబడిన తెలంగాణతల్లి రూపాన్ని మార్చేసి ఇష్టారీతిగా బతుకమ్మ గుర్తును తొలగించి, చేతిగుర్తు ఉన్న విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు రేవంత్‌రెడ్డి కుట్రలు పన్నుతున్నదన్నారు. కార్యక్రమంలో నరసింహ, అబ్దుల్‌హుస్సేన్, బాలస్వామి ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

- డీఈవో రమేశ్‌కుమార్

రికార్డులను పరిశీలిస్తున్న డీఈవో

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబర్ 7 : విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా విద్యా శాఖాధికారి రమేశ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలో ఎండబెట్లలో ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వంటపాత్రలు, సామగ్రి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైనవిద్య, ఆరోగ్యకర మైన భోజనం అందించాలన్నారు. విధులపై ఎవరైనా అజాగ్రత్త వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పలురికార్డులను, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు.

క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు

తాడూరు, డిసెంబర్ 7 : ప్రతివిద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డీఈవో రమేశ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలో కస్తూర్బా బాలికల ప్రాథమికోన్నత, ఎండబెట్ల ప్రాథమికోన్నత పాఠశాలను వారు శనివారం ఆకస్మికంగా సందర్శించారు. మెనూప్రకారం అందించాలని ఆదేశించారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

తిమ్మాజిపేట, డిసెంబర్ 7 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎం హెచ్‌వో స్వరాజ్యలక్ష్మి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. దవాఖానలో ప్రసవాలపై తెలుసుకుని వాటిని పెంచాలని ఆదేశించారు. దీంతోపాటు మందుల నిల్వలపై అడిగారు. అన్ని రకాలా మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.స్థానిక వైద్యాధికారి ఇస్మాయిల్, ఫార్మసిస్ట్ బాలరాజు, ఎల్‌టీ రాజగోపాల్, సూపర్‌వైజర్ మణికుమార్, ఏఎన్‌ఎం శ్రీవిద్య తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు జిల్లా రాష్ట్రస్థాయి ఫలితాలు

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 7 : అంకితభావంతో పని చేసే అధ్యాపక బృందం విద్యార్థుల కృషితో జిల్లా, రాష్ట్రస్థాయి ఫలితాలు సాధించగలుగుతున్నామని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్ వేణయ్య, అధ్యాపకులు సదానందంగౌడ్ పాల్గొన్నారు.

పోలీసుల కౌన్సెలింగ్

బిజినేపల్లి, డిసెంబర్ 7: మండలంలోని పాలెంలో పాఠశాలకు వెళ్తున్న అమ్మాయిలను వేధిస్తున్న యువకులకు షీటీమ్ ఇన్‌చార్జి విజయలక్ష్మి శనివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. నిత్యం పాఠశాలకు ఖానా పుల్, గుడ్లన్ర్వ నుంచి వచ్చే విద్యార్థినులను వేధిస్తుండగా బాలికలు షీటీమ్‌కు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వడంతో ఇద్దరు పోకిరీలను పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చారు. కాగా మున్ముందు ఇలాంటి ఘటనలకు పాల్పడితే చర్యలు తీసుకుం టామని తెలిపారు.

Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మహబూబ్‌నగర్ రీజియన్
బంగారు ఆభరణముల వేలము ప్రకటన
ఈ క్రింద చూపబడిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శాఖలోని ఖాతాదారులు, తమ బంగారు వస్తువుల హామీపై వ్యవసాయేతర అవసరాలకై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినప్పటికీ అప్పులు తిరిగి చెల్లించని కారణముగా బ్యాంక్ నిబంధనల ప్రకారం తేదీ: 22-12-2024, సాయంత్రం 4.00 గంటలకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఈ క్రింది శాఖలో బహిరంగ వేలము వేయబడును.
ఈ క్రింద సూచించిన వివరములు తేదీ: 07-12-2024 నాటి వరకు అందుబాటులో ఉన్నవి. తేదీ: 08-12-2024 తరువాత చోటుచేసుకొనే మార్పులను వేలము రోజు పరిగణనలోకి తీసుకోబడదు.
బంగారు ఆభరణముల వేలం వేయు వివరములు
మహబూబ్‌నగర్-I బ్రాంచ్, మహబూబ్‌నగర్ జిల్లా

క్రమ సం.	రుణగ్రస్తుని పేరు	ఖాతా నెం.	మొత్తం బరువు గ్రాములో
1	క్రిష్ణారెడ్డి	331006540010064	91.80 గ్రాములు
2	క్రిష్ణారెడ్డి	331006540011076	88.60 గ్రాములు
మాచారం బ్రాంచ్, మహబూబ్‌నగర్ జిల్లా			
1	శివోల్ల విష్ణుష్ గౌడ్	260616630000196	19.55 గ్రాములు
నారాయణపేట బ్రాంచ్, నారాయణపేట జిల్లా			
1	పూల్యానాయక్ తండ్రి దేవిజా నాయక్	087016540000629	15.75 గ్రాములు
లాలకోట బ్రాంచ్, నారాయణపేట జిల్లా			
1	గొల్లరాజు	097016530003421	18.00 గ్రాములు
2	గొల్లరాజు	097016530003422	10.00 గ్రాములు
3	గొల్లరాజు	097016530003403	18.00 గ్రాములు
ఎర్రవల్లి చౌరస్తా బ్రాంచ్, జోగులాంబ గద్వాల జిల్లా			
1	కొక్కన్నగాలి భాగ్యలక్ష్మి	194416540005145	12.70 గ్రాములు
గద్వాల బ్రాంచ్ - II, జోగులాంబ గద్వాల జిల్లా			
1	ఎస్.కె.జలీల్	015616540004696	16.5 గ్రాములు
అమరచింత బ్రాంచ్, వనపర్తి జిల్లా			
1	Legal heir of ఎ. కుర్వ చిన్న బాలప్ప	071230100217324	35.6 గ్రాములు
చిట్యాల వనపర్తి బ్రాంచ్, వనపర్తి జిల్లా			
1	ఎస్.మల్లేష్	267216630000628	43.00 గ్రాములు

షరతులు : - (1) ఖాతాదారులలో ఎవరైనా బ్యాంకు వారి నోటీసులు ఏ కారణము చేతనైనా అందని యెడల నోటీసు తిరిగి వచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 2) ఖాతాదారులు ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3) తాకట్టుదారులు ఇదే చివరి నోటీసుగా భావించి, బకాయి చెల్లించగలరు. తదుపరి ఆక్షేపణలు అంగీకరించబడవు. 4) వేలంనందు పాల్గొనదలచినవారు PAN కార్డుతో EMD క్రింద రూ.10,000/- తేదీ: 22-12-2024, ఉ॥ 10:00 గం.ల నుండి 04:00 గం॥లోపు పైన తెల్పిన శాఖలో చెల్లించి వేలంలో పాల్గొనగలరు. 5) హెచ్చు పాటదారులు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 6) ఎటువంటి కారణము లేకుండా వేలం రద్దుగాని, వాయిదా వేయుటకు బ్యాంకు శాఖ వారికి అధికారము కలదు. 7) వివరాలకు శాఖాధిపతిని బ్యాంకు పనివేళలలో సంప్రదించండి.
తేది:07-12-2024 సం/- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★Looking for 1-4 yrs. Sales and Marketing Experience profiles in Paints Industry. Working across AP & TS. VG Paintings Industry. Cantact: 9494998833.
NT-326903_All
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

నాణ్యమైన భోజనాన్ని అందించాలి

- టీడబ్ల్యూఆర్ఎస్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 7 : గురుకుల్లాల్లో, పాఠశాలల్లో, వసతిగృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ పాఠశాల ప్రిన్సిపాల్‌కు సూచించారు. శనివారం పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను తాసీల్దార్ ఇబ్రహీంతో కలిసి కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో పూర్తిగా పర్యటించి అనంతరం స్టాక్‌రూం, వంటగది, వంటపాత్రలను పరిశీలించి నిల్వచేసిన ఆహార వస్తువులను పరిశీలించారు. సరఫరా అయిన వస్తువులను వాటి ఎక్స్పైరీడేట్‌లను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అందించే భోజనం మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ.. ప్రతిరోజూ మెనూప్రకారం నాణ్య మైన భోజనాన్ని అందిస్తున్నారో లేదా అడిగారు. భోజనంలో అందించే వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. వంటపాత్రలను ఎప్పటికప్పు శుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు కాలం చెల్లిన ఆహార వస్తువులు, కుళ్లి పోయిన గుడ్లు, కూరగాయలను విద్యార్థులకు భోజనంలో అందించవద్దన్నారు. వార్డెన్‌లు స్థానికంగా ఉండాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మెనూప్రకారం భోజనాన్ని అందించాలని, కళాశాల ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

క్షయ నిర్మూలనకు కృషి చేయాలి

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 7 : జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు వైద్యాధికారులు కృషి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ సూచించారు. ఈనెల 9నుంచి మార్చి 17వ తేదీ వరకు వందరోజుల కార్యాచరణ సంచార వైద్య వాహనాన్ని కలెక్టర్ జెండా ఊపి శనివారం ప్రారంభించారు. అంతకు ముందు కలెక్టరేట్‌లో వైద్యాధికారులతో సమావేశమయ్యారు. 2025 సంవత్సరం వరకు జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులు లేకుండా చేయాలనే ఉద్దేశంతో వందరోజుల కార్యాచరణపై శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 60 ఏండ్లు దాటిన ప్రతివ్యక్తి మధుమేహ వ్యాధిగ్రస్తులు పొగ, ఆల్కాహాల్ తాగే వ్యక్తులు, క్షయవ్యాధి కలిగి ఉన్న కుటుంబాలు, గతఐదేండ్ల నుంచి క్షయ చికిత్స తీసుకుంటున్న కుటుంబసభ్యులను, హెచ్ఐవీ, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు జిల్లాకు కేటాయించిన మూడుసంచార వైద్య వాహనాల్లో స్క్రీనింగ్ పరీక్షలు, ఎక్స్‌రే, తెమడ పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఏ గ్రామంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తారో ముందుగానే తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి, డిప్యూటీ డీఎం హెచ్‌వో తారా సింగ్, వెంకటదాసు, భీమానాయక్, ప్రోగ్రాం ఆఫీసర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

టీడబ్ల్యూఆర్ఎస్ హాస్టల్‌లో వంటసామగ్రిని పరిశీలిస్తున్న కలెక్టర్

ఈవీఎం గోదాం పరిశీలన

ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో కలిసి కలెక్టర్ సంతోష్ శనివారం ఈవీఎంలు భద్రపరిచిన గోదాం మరియు పరిశీలించారు. స్ట్రాంగ్‌రూమ్ వద్ద పోలీస్ బందోబస్తును పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. పరిసరాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. కలెక్టర్‌వెంట డిప్యూటీడీఈ అరుణారెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు రవికుమార్, ఎలక్షన్‌డీటీ రఘు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రీనివాసులు, హుస్సేన్, బాలకృష్ణ, వెంకటయ్య, రామకృష్ణ ఉన్నారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 7 : ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీయూటీఎఫ్ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా టీయూటీఎఫ్ జిల్లాధ్యక్షుడు శైలం ప్రధాన కార్యదర్శి రవీందర్, గౌరవాధ్యక్షుడు పోషయ్యలు శనివారం తెలిపారు. ఉపాధ్యాయుల బదిలీల్లో స్థానికత ఆధారంగా అందించాలని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపడుతున్న చలో హైదరాబాద్‌కు ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

108 అంబులెన్స్ వాహనం

వెల్దండ, డిసెంబర్ 7 : ప్రభుత్వం మండలానికి 108 వాహనం కేటాయించింది. దీంతో శనివారం సిబ్బంది వాహనాన్ని పీహెచ్‌సీ వద్ద అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. నేటినుంచి 108 వాహనం అందుబాటులో ఉంటుందని, ప్రజలు సద్వినియోగపర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో మల్లేశ్, శ్రీనువాసులు, రవి ఉన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

చారకొండ, డిసెంబర్ 7 : విద్యార్థులు విద్యతో పాటు క్రీడారంగంలో రాణించాలని ఎంఈవో ఝాన్సీరాణి అన్నారు. మండలంలోని జూపల్లిలో శనివారం తెలంగాణ గ్రామస్థాయి క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొని జాతీయస్థాయిలో గుర్తింపు పొందాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం అంజయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

చారకొండ, డిసెంబర్ 7: అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని ఆ సంఘం అధ్యక్షుడు నిరంజన్ అన్నారు. శనివారం జూపల్లి అంబేద్కర్ యువజనసంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా నిరంజన్, ఉపాధ్యక్షుడిగా ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా అంకిళ్ల ప్రశాంత్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వైఫల్యాలే తప్పా చేసిందేమి లేదు

లింగాల, డిసెంబర్ 7 : కాంగ్రెస్ అధికారంలోకి ఏడాది పూర్తి చేసుకున్నప్పటికీ అన్ని వైఫల్యాలే తప్పా ప్రజలకు మంచి చేసింది ఏమి లేదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు అన్నారు. కాంగ్రెస్ ఏడాదిలో ప్రజలకు చేసిన అభివృద్ధి వైఫల్యాలపై శనివారం మండల కేంద్రంలోని ఏకలవ్య కూడలిలో పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో లింగాల, పదర మండలపార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలను అందించాలి

తాడూరు, డిసెంబర్ 7 : రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని ఏవో సందీప్‌కుమార్‌రెడ్డి రైతు ఆగ్రోసేవా కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. మండలంలోని ఐతోల్లో ఉన్న రైతు ఆగ్రోసేవా కేంద్రాన్ని ఆయన పరిశీంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాసంగిలో రైతులకు అందించే వరి విత్తనాలకు సంబంధించిన నమూనాలను సేకరించారు. కార్యక్రమంలో ఏఈవో, నిర్వాహకులు పాల్గొన్నారు.

మూలవిరాట్‌కు అభిషేకం

కోడేరు, డిసెంబర్ 7 : మండల కేంద్రంలో ఉమామహేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వెలసిన మూలవిరాట్‌కు శనివారం అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం రోజు సుబ్రమణ్య షష్టి సందర్భాన్ని పురస్కరించుకొని భక్తులు మూలవిరాట్‌కి అభిషేకంతో పాటు మూలమంత్ర పఠనం, మంగళహారతి, తీర్థప్రసాదవితరణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారి శివరాజు, భక్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పడిపూజ

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 7 : పడిపూజ శనివారం మండల కేంద్రంలో అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా విభిన్నరకాల పూలతో అయ్యప్పస్వామికి పూజలు చేశారు. స్వామి దీక్షదారులతో పాటు భక్తులు పెద్దఎత్తున పూజలో పాల్గొన్నారు. ప్రధానఅర్చకుడు ప్రవీణ్‌కుమార్‌శర్మ పూజలను పర్యవేక్షించారు. మాజీ ఎంపీటీసీ నరసింహ తీర్థప్రసాదాలను అందజేశారు.

పడిపూజలో పాల్గొన్న భక్తులు

జిల్లాస్థాయి సమావేశానికి జాగృతి సభ్యులు

నాగర్‌కర్నూల్ నుంచి సమావేశానికి తరలుతున్న జాగృతి బృందం

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 7 : భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నివాసం హైదరాబాద్‌లో శనివారం నిర్వహించే జిల్లాస్థాయి ముఖ్యనాయకుల సమావేశానికి జిల్లానుంచి జాగృతి సభ్యులు తరలివెళ్లారు. జాగృతి జిల్లా బాధ్యుడు దారమోని గణేశ్ ఆధ్వర్యంలో సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో భవిష్యత్తులో జాగృతితరపున చేయబోయే కార్యక్రమాలు, ప్రణాళికలను కవిత పలు సూచనలు చేయనున్నారు.

కల్వకుర్తి నుంచి

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 7 : ఎమ్మెల్సీ కవిత నివాసంలో శనివారం నిర్వహించిన భారత జాగృతి జిల్లాస్థాయి సమావేశానికి కల్వకుర్తి నుంచి నాయకుడు దారమోని గణేశ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాలకు సంబంధించి ప్రణాళికలను, పలు అంశాలపై కవిత వారికి సూచనలు చేసినట్లు తెలిపారు. వారిలో మంజుల, సుశీల, కృష్ణ, ప్రియాంక, పర్వతాలు, శేఖర్, ఆంజనేయులు ఉన్నారు

జూనియర్ జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో క్రీడాకారులు

జూనియర్ జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబర్ 7 : గతనెల అక్టోబర్ 7, 8వ తేదీల్లో హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూసింథటిక్ అథ్లెటిక్స్ మైదానంలో జరిగిన పదోరాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో కందనూలు జిల్లాకు చెందిన ఏడుగురు అథ్లెట్లు ప్రతిభ కనబరిచి జూనియర్‌జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. వీరందరూ ఈనెల7నుంచి 11వతేదీవరకు ఒడిశారాష్ట్రంలోని భువనేశ్వర్ పట్టణంలో నిర్వహించే జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ పోటీల్లో రాష్ట్రం తరపున పాల్గొననున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రధానకార్యదర్శి స్వాములు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు క్రీడా దుస్తులను అసోసియేషన్ అధ్యక్షుడు విజేందర్‌యాదవ్ తదితరులు అందజేశారు. క్రీడాకారులను పలువురు అభినందించారు.

సమ్మెనోటీసు అందజేసిన కాంట్రాక్టు ఉద్యోగులు

కోడేరులో ఎంఈవోకు సమ్మెనోటీసు అందజేస్తున్న ఎస్ఎస్ఏ కాంట్రాక్టు ఉద్యోగులు

కోడేరు డిసెంబర్ 7 : తమడిమాండ్ల సాధనలో భాగంగా సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 10వ తేదీ నుంచి నిరవధిక సమ్మె నిర్వహించేందుకు మండల కేంద్రంలోని వనరుల కేంద్రం వద్ద ఎంఈవో భాస్కర్‌శర్మకు శనివారం ఎస్ఎస్ఏ కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 18ఏండ్లుగా సమగ్రశిక్ష ఉద్యోగులుగా విద్యాశాఖలో పనిచేస్తున్నామని తక్కువ వేతనంతో ఉద్యోగ బాధ్యతలను కొనసాగిస్తున్నామన్నారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇన్‌చార్జి ఎంఈవో భాస్కర్‌శర్మకు అందజేశారు.

వెల్దండలో..

వెల్దండ, డిసెంబర్ 7 : కనీస వేతన స్కేల్ అమలుచేస్తామని హామీ ఇచ్చి 22వేల ఉద్యోగులను మోసం చేశారని, డిమాండ్లు నెరవేర్చే వరకు రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపడతామని సమగ్రశిక్ష ఉద్యోగులు తేల్చి చెప్పారు. ఈ మేరకు రాష్ట్రకమిటీ ఆదేశాలమేరకు శనివారం ఎంఈవో చంద్రుడుకు సమ్మెనోటీస్ అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ం రవీందర్, శ్రీనివాసులు ఉన్నారు.

వంగూరులో..

వంగూరు, డిసెంబర్ 7 : గత 18ఏండ్లుగా సమగ్ర శిక్ష ఉద్యోగులుగా విద్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని ఎస్ఎస్ఏ జేఏసీ మండల అధ్యక్షుడు స్వాతి డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో ఉప తాసీల్దార్ వెంకటరమణకు డిమాండ్లతో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, లింగమయ్య పాల్గొన్నారు.

వెల్దండలో ఎంఈవోకు నోటీస్ అందజేస్తున్న ఉద్యోగులు



వంగూరులో డీటీకి వినతిని ఇస్తున్న ఉద్యోగులు

ఎస్సీ వర్గీకరణను అమలు చేయాల్సిందే

చారకొండ, డిసెంబర్ 7 : ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం అమలు చేయాల్సిందేనని, అడ్డుకోవడం ఎవరి తరం కాదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మబ్బుసాయన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ నేత పర్వతాలు అధ్యక్షతన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సుప్రీంకోర్టు ఆదేశించిన ప్రకారం రాష్ట్రంలో వర్గీకరణను వెంటనే అమలుచేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించి, అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలయ్య, మాజీ కౌన్సిలర్ రామరాజు, నేతలు దుబ్బ నాగేశ్, రామస్వామి, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో పెట్టాలి

తిమ్మాజిపేట, డిసెంబర్ 7 : ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో పెట్టి ఆమోదించేవరకు తమ పోరాటం ఆగదని ఎమ్ఎస్పీ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త జంగయ్య, జిల్లా అధ్యక్షుడు గూటవిజయ్ మాదిగలు అన్నారు. శనివారం మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని, బీజేపీ, బీఆర్ఎస్‌లు మద్దతివ్వాలన్నారు. మండల కేంద్రంలో నేడు సమావేశాన్ని నిర్వహిస్తామని, రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్‌నరేశ్ హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో కమిటీలు ఎన్నుకోనున్నట్లు తెలిపారు.

నీటి కులాయి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

ప్రతిఇంటికీ మిషన్ భగీరథ నీరు

బిజినేపల్లి, డిసెంబర్ 7 : ప్రతిఇంటికీ మిషన్ భగీరథ నీటిని అందిస్తామని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రం సమీపంలో కొత్తగా ఏర్పాటైన కాలనీలో రూ.8ల క్షతో నిర్మించిన భగీరథ వాటర్ ట్యాంకును శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిఒక్కరికీ స్వచ్ఛమైన నీటిని అందించాలనే ఉద్దేశంతోనేబిజినేపల్లితండాలో ట్యాంకును ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో తిరుపతయ్య, రాములు, అమృత్‌రెడ్డి ఉన్నారు.

15న ఎదిరేపల్లి మశమ్మ స్మారక పురస్కారం

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 7 : జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశపు హాల్లో ఎదిరేపల్లి మశమ్మ స్మారక పురస్కారం-2024ను ప్రముఖ కవి విమర్శకులు గుంటూరు లక్ష్మీనరసయ్యకు ప్రదానం చేయనున్నట్లు పురస్కార కమిటీ శనివారం తెలిపింది. ఈ స్మారక అవార్డు కింద రూ.20వేలు, మెమెంటో, ప్రశంసాపత్రం అందజేస్తామని తెలిపారు. దీని కరపత్రాలను శనివారం జిల్లా కేంద్రంలో